మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 02-10-2025 | సంపుటి : 14 | సంచిక :117 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 02-10-2025 | Volume :14 | Issue:117 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## పండగ రద్దీ వేళ ప్రయాణికులకు శుభవార్త..

### సికింద్రాబాద్ నుంచి ఏకంగా 1450 స్పెషల్ రైళ్లు!

**హైదరాబాద్, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్):** పండుగ సీజన్ రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే స్పెషల్ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సుమారు 1,450 ప్రత్యేక రైళ్లను నడపడంతోపాటు మరో 500 పాసింగ్-త్రూ స్పెషల్ సర్వీసులను అందిస్తుంది. అలాగే పలు మార్గాల్లో నడిచే సుమారు 350 సాధారణ రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేస్తుంది. ఈ స్పెషల్ సర్వీసులన్నీ ఈ ఏడాది నవంబర్ చివరి వరకు కొనసాగుతాయని స్పష్టం చేసింది.దసరా పండుగ నెల పొడవునా పండుగ సీజన్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం రైలు సేవలను పెంచడం ద్వారా ఈ రద్దీని నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వేలు ఈ పండుగ సీజన్ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం ద్వారా పండుగ సీజన్ రద్దీని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నారు. రోజుకు 1.3 లక్షల మంది రాకపోకలు సాగించే అవకాశం ఉన్నందున నవంబర్ చివరి వరకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు అమలులో ఉంటాయని వెల్లడించింది. ఇక్కడి నుంచి బయలుదేరే ప్రత్యేక రైళ్లు ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్, లింగంపల్లి, కాచిగూడ, చెర్లపల్లి వంటి ప్రధాన స్టేషన్ల నుంచి బయలుదేరి..



విశాఖపట్నం, తిరుపతి, రక్సౌల్, కొల్లం, దానపూర్, మైసూరు, బెంగళూరు, కాన్పూర్, హౌరా, భువనేశ్వర్, మధురై వంటి డిమాండ్ అధికంగా ఉండే స్టేషన్లకు వెళ్తాయి.సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈ స్టేషన్‌లో రోజుకు సాధారణంగా 1.3 లక్షల

2లో

## రేవంత్ సర్కారులో డీఏ అంటే..

# డోంట్ ఆస్క్

**సిద్దిపేట: అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్)**దసరా సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంచి తీపి కబురు చెబితే.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తమ ఉద్యోగులకు దసరాకు చేదు నింపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఉద్యోగుల్ని చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే



2లో

## మందుబాబులకు షాక్..

### పండగ రోజే మద్యం దుకాణాలు బంద్..




**హైదరాబాద్, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. గాంధీ జయంతి రోజే (అక్టోబర్ 2న) దసరా పండగ వచ్చింది. అయితే, ఇందులో స్పెషల్ ఏముంది అనుకుంటున్నారు.

2లో

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదన్న డీజీపీ

**హైదరాబాద్, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

మావోయిస్టులు.. ఆ భయం వద్దు..

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నప్పుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్

2లో




## ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణం:



**హైదరాబాద్, అక్టోబర్ 02 (నమస్తే హైదరాబాద్)** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు ఎంపీ ఈటల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టుకు వెళ్తానని ఈటల రాజేందర్ అనటం తప్పన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ చిత్తశుద్ధికి ఈటల వ్యాఖ్యలు నిదర్శనమన్నారు.

2లో

# రోడ్డు పక్కనే శివ బాలాజీ వైన్స్ - ప్రజలకు ఇబ్బందులు, వాహనదారుల ఆగ్రహం





**ధర్మసాగర్ అక్టోబర్ 1 (నమస్తే హైదరాబాద్):**ధర్మసాగర్ మండల పరిధిలోని ప్రధాన రోడ్డుపక్కనే ఉన్న శివ బాలాజీ వైన్స్ స్థానికులకు తలనొప్పిగా మారింది. సాధారణ రోజుల్లోనే ఈ షాప్ వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతుంటే, దసరా పండుగ సీజన్‌లో వాహనాల రద్దీ మరింతగా పెరగడంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. రహదారి కిక్కిరిసి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామస్థులు చెబుతున్న వివరాల ప్రకారం%ౌ% షాప్ ముందు అడ్డగోలుగా వాహనాలు నిలిపేయడం వల్ల రాకపోకలు స్తంభించిపోతున్నాయి. పాదచారులు, మహిళలు, చిన్నపిల్లలు రహదారిపై నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ప్రమాదాలు జరిగినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. "ప్రజల ప్రాణ భద్రతకే ముప్పుగా మారిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి. శివ బాలాజీ వైన్స్ వద్ద పార్కింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, స్థానిక సీఐ వెంటనే దృష్టి సారించాలని" గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ పోటీలో ఉంటుంది



**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 1)** స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ పోటీలో ఉంటుందని నాగారం మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు చిప్పలపల్లి నాగార్జున అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశానుసారం నాగారం మండల కేంద్రంలో ఒక జెడ్పిటిసి స్థానానికి 8 ఎంపీటీసీలకు, 14 గ్రామపంచాయతీలకు 14 గ్రామ పంచాయతీలోని వార్డు మెంబర్లకు ధర్మసమాజ్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని, నాగారం మండలంలోని ప్రజలందరూ మా పార్టీని ఆశీర్వదించి, గెలిపిస్తే న్యాయమైన పరిపాలన, కులమత బేధాలకతీతంగా, పేద ప్రజలను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా పరిపాలించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కొరకు, అదేవిధంగా కార్పొరేటు స్కూళ్లకు దీటుగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం, ఇంటర్మీడియట్ కళాశాలను తీసుకురావడం, అందరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు కొత్త వంగడాలను తెప్పించి రైతును రాజుగా చేయడమే ధ్యేయంగా ధర్మసమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.

# దేవి శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న అరికెపూడి గాంధీ





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శరన్నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ దేవి పీఠం శ్రీ రేణుక దేవి ఆలయంలో మహిషాసురమర్దిని గా కొలువుదీరిన అమ్మవారిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ మరియు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా చండి హెూమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సమ్మారెడ్డి, శ్రీధర్ పంతులు, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, మల్లేష్, యాదగిరి, నాగరాజు, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పది



**నాగారం, నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 1)** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అని ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు పత్తేపురం రవి అన్నారు బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని సూచించారు.భక్తి భావాన్ని పెంపొందించుకున్నప్పుడే మానసికంగా ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వనం ప్రవీణ్ వంగాల కుమార్ కుంభం అరవిందు శ్రీకాంత్ ప్రవీణు నరేష్ సాయి శ్రవణ్ వంశీ విజయ్ గోపగాని సాయి గౌతమ్ ఎరసాని ప్రణయ్ చిత్తలూరి తరుణ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ లోసద్దుల బతుకమ్మ సంబరాలు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**బతుకమ్మ సంబరాలు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రోటోకాల్ కమిటీ సభ్యులు సూరజ్ తివారి పాల్గొన్నారు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో అనేక మంది మహిమగల అతి ప్రాచీనమైన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ శివాలయం చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ పర్యవేక్షణలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ మెంబర్ సూరజ్ తివారి, బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్, పాల్గొన్నారు. ఈ మేరకు ఫతేనగర్ మహిళలు ఆడపడుచులు భారీ సంఖ్యలో శ్రీ శ్రీ పోచమ్మ గుడి వద్దకు చేరుకుని చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ మా తల్లి బతుకమ్మ అంటూ ఆడి పాడిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మహిళలు ఆడపడుచులు తీరక్క పువ్వులతో అద్భుతంగా బతుకమ్మలను ఇంటింటా తయారు చేసి డప్పు చప్పులతో బతుకమ్మలను ఎత్తుకొని పోచమ్మ తల్లి గుడి ప్రాంగణానికి తరలివచ్చారు పాడుతూ మహిళలు ఆడపడుచులు బతుకమ్మ పాటలు ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కమిటీ మెంబర్ సూరజ్ తివారి, బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్ కుమార్, కంచి రాజు, నగేష్, మల్లేష్, శ్రీనివాస్, చిట్టిబాబు, రాజు పటేల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రగతి సంక్షేమమే లక్ష్యంగా పాలన: ఎమ్మెల్యే సాంబశివరావు

**-నూతలపాడులో రూ.1.80 లక్షల సి సి రోడ్లకు ప్రారంభోత్సవ శంకుస్థాపన**

**-రూ.4 కోట్లతో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం**

**-నూతన జిఎస్టి సంస్కరణ పోస్టర్ ఆవిష్కరణ**

**-మంత్రి కొలుసు, ఎమ్మెల్యే ఏలూరి**



**నమస్తే హైదరాబాద** ప్రతి ఇంటికి ప్రగతి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఏపీ పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం పర్చూరు మండలం నూతలపాడు లో విస్తృతంగా పర్యటించారు.నూతలపాడు తెలగపాలెం గ్రామాల్లో రూ.1.80 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 70 గ్రూపులకు రూ.2.50 కోట్ల బ్యాంకు రుణాలను పొదుపు సంఘాల మహిళలకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా 20 మంది విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. మరో ఐదుగురికి రూ.2.50 లక్షల విలువచేసే ట్రైసైకిళ్ళను మంత్రి, శాసనసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం నూతలపాడులో రూ.నాలుగు కోట్లతో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని మంత్రి, శాసనసభ్యులు కలిసి ప్రారంభించారు.వస్తు సేవా పన్ను తగ్గింపుతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని మంత్రి పార్థసారథి చెప్పారు. 20 లక్షల మందికి ఉ

4లో

# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి ఎంపీడీవో కె. మారయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్:(అక్టోబర్ 01)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో కే మారయ్య, తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, మాస్టర్ ట్రైనర్లు నాగు, మల్లయ్య, బ్రహ్మం, ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం కృషి చేస్తా:ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**సైనిక్ పురి, అక్టోబర్ 1( నమస్తే హైదరాబాద్):**అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సీనియర్ పౌరుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ సీనియర్ సిటిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లు సమాజానికి దారి చూపించే మార్గదర్శకులు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నన్ను నిస్సంకోచంగా సంప్రదించండి. ఆరోగ్య సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులతో చర్చించి, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తాను" అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే హామీతో సీనియర్ సిటిజెన్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు రామానుజం, దయానంద్, ఠాగూర్ వెంకట్రామిరెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు



## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్)** దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని కుటుంబసభ్యుల తో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహంకాళి దేవాలయం కమిటీ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్




**ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చీకటి పై వెలుగుకి, చెడుపై మంచికి, అసత్యం పై సత్యానికి జయ గర్జననే విజయదశమి అని అన్నారు. ప్రజలందరూ దసరా పండుగను పిల్లాపాపలతో కుటుంబ సభ్యుల సమేతంగా అంగరంగ వైభవంగా పండగను జరుపుకోవాలని, ఈ విజయదశమి పండగ శుభ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్సలితగ్గింపు పైరైతులకు వ్యవసాయ పరికరాలు కొనుగోలు పై అవగాహన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్** పల్నాడు జిల్లా దుర్గి మండలం,అడిగొప్పల గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి %%.అమీర్ రెడ్డి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం మరియు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించుట జరిగింది.ఈ కార్యక్రమం నందు %+ూ% 2.0 సంస్కరణలో భాగంగా వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలు పై కొత్తగా తగ్గింపు %+ూ% వలన కలిగే లాభాలు గురించి రైతులకు వివరించుట జరిగింది.అలాగే మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ట్రాక్టర్ పై గతంలో 12 శాతం గా ఉన్న %+ూ% నేడు 5 శాతంకు తగ్గించుట జరిగిందని తెలియపరిచారు.దీనివలన కొత్తగా ట్రాక్టర్ కొనుగోలు చేయు రైతులకు సుమారుగా 35 నుంచి 40 వేల వరకు ఆదా అవుతుందని తెలిపారు. అలాగే వివిధ వ్యవసాయ యాంత్ర పరికరాలకు,బిందు సేద్యం మరియు బయోపిస్టిసైడ్స్ కు గతంలో 12 శాతంగా ఉండవలసిన జీఎస్టీ ఐదు శాతంకు తగ్గించారని తెలియపరిచారు మరియు డ్రోన్ కొనుగోలు చేయు రైతులకు గతంలో 18 శాతంగా ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గించారని తెలియపరిచారు. అనంతరం గ్రామం నందు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి మరియు కరపత్రాలు రైతులకు అందించి జీఎస్టీ తగ్గుదల వల్ల రైతులకు కలిగే లాభం గురించి తెలియపరిచారు. కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు %ాఖ%.అబ్దుల్లా గ్రామ ఉద్యాన సహాయకురాలు డి.లక్ష్మి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని మహిళలకు చీరల పంపిణీ చేసిన రేగళ్ల సతీష్ రెడ్డి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు**





**ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** దసరా పండుగ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని మహిళ సోదరీమణులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు లిరేగళ్ల సతీష్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సేవలో వుంటూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహిళ సోదరీమణులకు దసరా పండుగ సందర్భంగా చీరలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కాప్రా డివిజన్ సీనియర్ నాయకురాలు సరోజ, రిటైర్డ్ ప్రొఫెసర్ సవిత రావు, సుజాత గౌడ్, సరిత నాయక్, గీత,సరిత, దివ్య లత, సీనియర్ నాయకుడు నంగునూరి మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

**- ముస్తాబైన ఉప్పల్ మున్సిపల్ స్టేడియం**
**- రావణ దహనకాండ, జమ్మి పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు**
**- మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ**










ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్): ఉప్పల్ మున్సిపల్ స్టేడియం లో దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు జరిగాయి.ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

-ఏర్పాట్లను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి

దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరమేశ్వర్ రెడ్డి మరియు దసరా ఉత్సవా సమితి సభ్యులు పషికంటి నాగరాజు,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,గొరిగ నగేష్ కురుమ,మంద మురళీకృష్ణ రెడ్డి,పూజారి హనుమంత్,బజారు నవీన్ గౌడ్,జిత్తు,బంటి బుధవారం పరిశీలించారు.

దసరా సంబురాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం 6గంటలకు జమ్మి పూజ, రావణ దహనకాండ,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోనె శ్రీకాంత్ ముదిరాజ్





**ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ ముదిరాజ్ సంఘ భవనంలో మాజీ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ పెద్దలు అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్, జిన్నా లక్ష్మి నారాయణ ముదిరాజ్, గోనె అంజయ్య ముదిరాజ్, దాసరి సిద్ధయ్య ముదిరాజ్, సమక్షంలో సంఘ సభ్యులు అందరూ కలసి నూతన అధ్యక్షుడిగా గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ సభ్యులు గ్రురాల భీమ్మయ్య ముదిరాజ్, పిట్లల నరేష్ ముదిరాజ్, నక్కబొయిన కేశవులు ముదిరాజ్, పంగ సత్యనారాయణ ముదిరాజ్, గుర్రాల మల్లేష్ ముదిరాజ్, నలవేలి మహేందర్ ముదిరాజ్, కొంపల్లి రాజు ముదిరాజ్, తౌటి కృష్ణ ముదిరాజ్, కావాలి నర్సింహ్మా ముదిరాజ్, కొండ బాలేందర్ ముదిరాజ్, తెలంగాణ సంపత్ ముదిరాజ్, జిన్నా భిక్షపతి ముదిరాజ్, మారబోయిన భిక్షపతి ముదిరాజ్, గుర్రాల సత్యనారాయణ ముదిరాజ్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, గుర్రాల స్వామి ముదిరాజ్, జిన్నా బాలకృష్ణ, చెక్క శ్రీను ముదిరాజ్, శ్రీరామ కిరణ్ ముదిరాజ్, నలవేలి చందశేఖర్ ముదిరాజ్, కొండ రాధకృష్ణ ముదిరాజ్, జిన్నా నర్సింహ్మా ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, దండు యాదగిరి ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

ద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. వస్తు సేవా పన్ను తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యవసర వస్తువుల కొనుగోలులో రూ.15 వేలు మిగులుదల ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 వేల కోట్లు నష్టం వస్తునప్పటికీ ప్రజా ప్రయోజనం కొరకు అమలు చేస్తుందన్నారు. దేశమంతా ఒకే పన్ను విధానం అమలు జరుగుతోందన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటికి అవసరమయ్యే పాలపై 12 శాతం పన్ను తగ్గిందని, నెయ్యికి 18 శాతం పన్ను ఉండగా, కేవలం ఐదు శాతం తగ్గుతుందన్నారు. ట్రాక్టర్ల కొనుగోలులో రూ.40 వేలు తగ్గిందని, కూటమితో ప్రజలు ఎంతో మేలు పొందుతున్నారని వివరించారు. పన్ను తగ్గిపోయింది. ప్రజలకు మోసం జరగకుండా ఇంటింటా అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రజలకు మోసం జరగకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పన్ను తగ్గించకపోతే వ్యాపారులను ప్రశ్నించాలని సూచించారు. పన్ను తగ్గింపుతో పెట్టుబడులు వస్తున్నాయి, బహుళ జాతి కంపెనీల రాకతో ప్రజల ఆదాయం జరుగుతుంది. ప్రజల కొనుగోలు శక్తి మెరుగుపడుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు విరివిగా ఉంటాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.పదివేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 4.4 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. 2009 నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కొనసాగితే రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయ్యేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత లబ్ధి జరిగి ఉండేదన్నారు. కార్యక్రమంలో ఆర్ డి ఓ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ డి ఆర్ డి ఏ పి డి లవన్న, డ్వామా పిడి విజయలక్ష్మి, ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజు వెంకట్రావు , తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట రవి,సతీష్, నాయుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ,చిలకనగర్ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ న్యూ భరత్ నగర్ కాలనీ, హనుమాన్ నగర్ ,చిలకనగర్ డివిజన్ బ్యాంకు కాలనీ లలో వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కాలనీలా మహిళలంతా ఒక్కచోట చేరి రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు వైభోగంగా జరుపుకున్నారు. మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవడం శుభదాయకమని పేర్కొన్నారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పర్వదినం అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి మృతిపై కేటీఆర్ సంతాపం...



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ విషాద సందర్భంలో డా.లక్ష్మారెడ్డి కి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## వంగూర్ పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ. వాహనాల పూజ నిర్వహించిన.... వంగూరు ఎస్సై మహేష్ గౌడ్...



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి నియోజకవర్గం వంగూరు పోలీస్ స్టేషన్ లో బుధవారం విజయదశమి పండగ సందర్భంగా. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆయుధపూజ వాహనాల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .... ఈ కార్యక్రమం ఆనవాయితీగా కొనసాగుతుంది. మేము చేసే ప్రతి పనిలో దుర్గాదేవి కరుణ కటాక్షం మాపై అలాగే. మా పై అధికారులపై ఉండాలి అంటూ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వంగూరు ఎస్సై మహేష్ గౌడ్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో వంగూరు ఏఎస్ఐ ముజీబ్ .కానిస్టేబుల్ .మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి పురోగతికి నిర్మాణానికి భారీ విరాళం...

నియోజకవర్గంలోని శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దుర్గ దేవి నీ దర్శించుకున్న...

టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...







**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా వివిధ గ్రామాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొని దుర్గాదేవి ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం. అంతరించిపోతున్న పురాతన ఆలయాలను పునరుద్ధించే విధంగా భారీ విరాళం అందిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. ఇందులో భాగంగా నారాయణపూర్ తండా హనుమాన్ దేవాలయానికి ఐదు లక్షలు విరాళం ఇస్తానన్న మాట ప్రకారం బుధవారం రోజు రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు అనంతరం. కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్నారు. శ్రీ మై శాసుర మర్దిని దేవి రూపంలో కొలువుదేరినా అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా లింగసానిపల్లి. గ్రామంలో కొలదిన్నె దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమాలలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా గొప్ప దానం

చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు.



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు సందర్భంగా కోదాడ బ్రహ్మంగారి గుడిలో బుధవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు భక్తిశ్రద్ధలతో జరిపి ఈ సందర్భంగా కోదాడ వాస్తవ్యులు పారిశ్రామిక వ్యాపారవేత్త జూకూరి అంజయ్య దంపతుల చేతుల మీదుగా అనేకమంది భక్తులకు, ప్రజలకు అన్నదాన ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు గారు పాల్గొని వారి చేతుల మీదుగా అనేక మందికి అన్నదాన ప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విధంగా మా చేతుల మీదగా భక్తులకు అన్నదాన ప్రసాదములు అందించడం మా జన్మ ధన్యమైనదని, అందుకు సహకరించిన జూపూడి అంజయ్య దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు.

## కల కొండ గ్రామ యువత పోలీస్ ఉద్యోగాలలో రాణించాలి : చింతపల్లి వెంకటయ్య గౌడ్




**నమస్తే హైదరాబాద్ :** కల కొండ గ్రామ యువత రాబోయే పోలీస్ నోటిఫికేషన్ లో రాణించాలి అనే ఉద్దేశం తో చింతపల్లి వెంకటయ్య గౌడ్ , జిల్లా పరిషత్ పాఠశాల లో లాంగ్ జంప్, హై జంప్, కోర్ట్ ను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కల కొండ యువత రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం హైదరాబాద్ డబ్బులు పెట్టి కోచింగ్ తీసుకునే బదులు , మన పాఠశాల లో అన్ని వసతులు ఉన్నాయి, వీటిని ఉపయోగం చేసుకొని, రాబోయే పోలీస్ నోటిఫికేషన్ లో కల కొండ గ్రామ యువత జాబులు సాధించి, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమం లో గ్రామ యువత, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## పల్నాడు జిల్లా కలెక్టర్, నరసరావుపేట ఎమ్మెల్యే సంయుక్త సుడిగాలి పర్యటన



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మరియు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం నరసరావుపేట పట్టణంలో సంయుక్తంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజా సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన మెరుగుదలల కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను కలెక్టర్ కృతిక శుక్ల సందర్శించారు. క్యాంటీన్‌లో ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, సేవలను పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం, స్టేడియం ప్రాంతంలో అభివృద్ధి పనులను పరిశీలించి, దాని మరింత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణంలోని షాలెం నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను కలెక్టర్ మరియు ఎమ్మెల్యే సంయుక్తంగా పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో గడ్డి, పిచ్చిమొక్కలు, పూడిక ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించారు. ఈ సమస్యను తక్షణం పరిష్కరించేందుకు పూడిక తొలగించి, కాలువలను శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే, నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.పర్యటన సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల నూతన జీఎస్టీ రెండు శ్లాబుల విధానం గురించి ప్రజలకు వివరించారు. ఈ విధానం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, పన్నులు తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని, ధరలు తగ్గడం వల్ల వ్యాపారుల అమ్మకాలు కూడా పెరిగాయని తెలిపారు. ఈ విషయాన్ని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అడుగడుగునా వివరిస్తూ, వారి అభిప్రాయాలను సేకరించారు.కలెక్టర్ మరియు ఎమ్మెల్యే షాలెం నగర్ వార్డు, బాపనయ్య 11వ వార్డు సచివాలయం, ఏరియా ఆసుపత్రి ప్రాంతాలను కూడా సందర్శించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సుడిగాలి పర్యటన ద్వారా పట్టణంలోని పలు సమస్యలను గుర్తించిన కలెక్టర్ కృతిక శుక్ల మరియు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, ఆసుపత్రి సౌకర్యాలు, స్టేడియం అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నరసరావుపేట పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# పది రోజులుగా వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు....



**నమస్తే హైదరాబాద్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు.ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఈ రోజు అమ్మవారిని జిల్లా పౌరసరఫరాల అధికారులు డిఎస్ ఓ నర్సింగ్ రావు,డిఎం రాజేందర్ , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర ర్ రెడ్డి కి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరందరినీ దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. హిందూ ఐక్య వేదిక సంఘం సభ్యులు దసర పండుగ గురించి, హిందూ సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు.ఆదే రసంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు బహుమతులు దాత రాచూరు రాంమోహన్ సహకారంతో అందజేశారు. ఆదే విధంగా నవరాత్రి ఉ త్సవాల సందర్భంగా అమ్మవారి కి బంగారు కిరీటం కోసం దొంతు రాంమోహన్ తులం బంగారం,గుండ మధుసూధన్ అర్థ తులం బంగారం ఇవ్వడం జరిగింది అని వారిని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపి గా బుధవారం బాధ్యతలు చేపట్టిన...డిజిపి బత్తుల శివధర్ రెడ్డి ఐపిఎస్

ప్రత్యేక కథనం... స్పెషల్ స్టోరీ...బత్తుల శివధర్ రెడ్డి ఐపిఎస్

**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మారుమూల ప్రాంతంలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, కఠోరమైన శ్రమతో ఐపిఎస్ సాధించి, అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర అత్యున్నత పోలీసు పదవైన డీజీపీ స్థాయికి చేరుకోవడం నిజంగా గర్వకారణం.

మీరు రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తిగా డీజీపీగా నియమితులవడం మాకు అపారమైన ఆనందం, గౌరవం కలిగిస్తోంది. మీరు భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించి, రాష్ట్రానికి, దేశానికి విశిష్టమైన సేవలు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

నేడు డీజీపీగా నియమితులైన బత్తుల శివధర్ రెడ్డి కి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు.సరే, డీజీపీలుగా సీనియర్ ఐపీఎస్‌లు వస్తుంటారు, పోతుంటారు%ొ% కానీ శివధర్‌రెడ్డి ఎంపిక గురించి, తన కెరీర్ గురించి కొన్ని ఇంట్రస్టింగ్ అంశాలు ఇప్పుడు చెప్పుకోవాలి.సందర్భమే కాబట్టి.డిజిపి .1994 బ్యాచ్ ఐపీఎస్ శివధర్‌రెడ్డి స్వరాష్ట్రం తెలంగాణ%ొ% రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, పెద్దతుండ్ల నేటివ్%ొ% పుట్టిందీ పెరిగిందీ హైదరాబాదే కాబట్టి తను పక్కా హైదరాబాదీ%ొ% ఉద్యమాల ఉస్మానియా స్టూడెంట్.


ప్రధానంగా ఆయన పేరు బలంగా తెర మీదకు వచ్చి, ఒక్కసారిగా పాపులరైన సందర్భం%ొ% నయీం ఎన్‌కౌంటర్..! నొటోరియస్ క్రిమినల్, పెద్ద నెట్‌వర్క్, క్రుయల్ కేరక్టర్ నయీంను ఓ పర్‌ఫెక్ట్ ఆపరేషన్‌లో ఖతం చేయడంలో శివధర్‌రెడ్డిదే కీలకపాత్ర, వ్యూహరచన, ఆచరణ%ొ% అయితే తరువాత ఏమైంది.క్రెడిట్ ప్రభుత్వానికి వచ్చింది, పెయిన్ ఈ ఆఫీసర్ వంతైంది%ొ% ఎలాగంటే..? నయీం ఆస్తులేమయ్యాయనే మిస్టరీ పక్కన పెడితే%ొ% చాన్నాళ్లు నయీం డైరీలు అనే కథనాలు నడిచాయి మీడియాలో%ొ% ఎవరెవరికో నయీం లింక్డ్ కేసులు చుట్టుకుంటాయనే వార్తలూ వినిపించాయి%ొ% బహుశా వాటికి శివధర్ రెడ్డి అంగీకరించలేదేమో%ొ% కేసీయార్‌కు ఇక నచ్చలేదు, తనకు నచ్చకపోతే తను ఎలా వ్యవహరిస్తాడో తెలుసు కదా%ొ

%ఆ ఎన్‌కౌంటర్ శివధర్‌రెడ్డికి చివరకు ఓరకంగా ఓ వింత శిక్ష విధించింది%ొ% అదెలాగంటే.. కేసీయార్ కోపంతో ఇంటలిజెన్స్ చీఫ్ పదవి నుంచి తొలగించి, ఓ లూప్ లైన్ పోస్టుకు పంపించాడు 2016లో%ొ% ఐజీ పర్సనల్ పోస్ట్%ొ% ఓ చిన్న గదిలో కొలువు%ొ% తనతో ఎవరు మాట్లాడినా, కలిసినా ప్రభుత్వం సహించేది కాదు%ొ% దాదాపు ఏడున్నరేళ్ల అప్రధాన పోస్టు శిక్ష%ొ% అనధికారిక నిషేధిత వ్యక్తి గా ఉన్నాడు ఆ కార్యాలయంలో శివధర్ రెడ్డి.

తన పట్ల సదభిప్రాయం ఉన్న మరీ పిడికెడు జర్నలిస్టులు, మరికొందరు ఆఫీసర్లు తప్ప తనను ఎవరూ కలిసేవాళ్లు కాదు%ొ% ఆ నిర్బంధం నుంచి కోపం, కోపం నుంచి కసి%ొ% మౌనం%ొ% ఓపిక%ొ% మథనం%ొ% దాదాపు తొమ్మిదీ పదేళ్లపాటు ఆయన బీఆర్ఎస్ క్యాంపు వైపు కన్నెత్తి చూడలేదు, కేసీయార్‌తో గ్యాప్ పూడ్చుకునేందుకు కూడా ఏమాత్రం ప్రయత్నించలేదు%ొ% ఈ క్షణం వరకు కూడా.

తనకు సన్నిహితులైన జర్నలిస్టులకు తెలుసు తన పెయిన్%ొ% రేవంత్‌రెడ్డికి తను దగ్గరయ్యాడు%ొ% తన పొలిటికల్ అడుగులపై శివధర్‌రెడ్డి ముద్ర కూడా ఉంది%ొ% చివరకు ఆ సత్సంబంధం డీజీపీ నియామకం దాకా సాగింది%ొ% తన మీద నమ్మకం పెట్టుకున్న ఆఫీసర్‌ను అక్కున చేర్చుకోవడంలో వైఎస్ తరువాత రేవంతే.

ఇక్కడ మరో విషయం%ొ% తన కెరీర్‌లో అధికభాగం ఇంటలిజెన్స్, ఎస్ఐబీ పోస్టులే%ొ%! ఎస్పీ ఇంటలిజెన్స్, ఎస్ఐబీ డీఐజీ, ఐజీ ఇంటలిజెన్స్, డీజీ ఇంటలిజెన్స్%ొ% ఏళ్లకేళ్లుగా%ొ% చంద్రబాబు, వైఎస్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి%ొ% కొన్నాళ్లు కేసీయార్ దగ్గర%ొ% అందరు సీఎంలూ తనకు మంచి ప్రాధాన్యమే ఇచ్చారు.మంచి పీఆర్



ఫేక్ ఎన్‌కౌంటర్లను వ్యతిరేకించే తనపై అప్పట్లో పీపుల్స్‌వార్ (తరువాత మావోయిస్టులు) రక్తపిపాసి అనే ముద్ర వేశారు%ొ% అంతగా వేటాడాడు వాళ్లను%ొ% ఎస్ఐబీలో కూడా చేశాడు కదా%ొ%! కొన్నాళ్లు గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్%ొ% ఇంకొన్ని విశేషాలు%ొ

%తను స్వతహాగా లాయర్, కొన్నాళ్లు ప్రాక్టీస్ కూడా చేశాడు%ొ% 1994లో ఐపీఎస్%ొ% ఐరాస శాంతి పరిరక్షక దళంలోనూ కొన్నాళ్లు కొలువు%ొ% 2007లో మక్కా మసీదు బాంబు పేలుళ్ల అనంతరం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న స్థితిలో ప్రభుత్వం తనను ఆ సున్నిత ప్రాంతాల సౌత్ జోన్ డీసీపీగా పంపించింది%ొ% ఇలా తన కెరీర్ ఓ ఇంట్రస్టింగ్ కథ%ొ% అందుకే ఇదంతా చెప్పుకోవడం%ొ% అందుకే చెప్పింది. ప్రత్యేక కథనం క్రైమ్ కౌంటర్ దినపత్రికలో మీకోసం.....

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు.


**ఆరోగ్యకరమైన వాతావరణంలో సంతోషంగా ఉత్సవం జరుపుకోవాలి.**

**గొడవలు, తగాదాలు పెట్టుకోరాదు.**

**జూదం, బెట్టింగ్ లు, లాటరీలు నిర్వహించవద్దు.**

**డీజే ల ఏర్పాటుకు అనుమతిలేదు.**

**ఎస్పీ నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లా.**



**నమస్తే హైదరాబాద్ :** దసరా పర్వదినం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ప్రజలకు, పోలీసులు సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు దసరా పండుగ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయదశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించుకునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుంది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు అని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని క్రీడా పోటీల విషయంలో క్రీడాస్థలం గొడవలు పెట్టుకోవదని కోరారు. లాటరీ, బెట్టింగ్ లు నిర్వహించరాదని సూచించారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు, లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్ లో డబ్బులు చెల్లించవద్దని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఎటిఎం, క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఓటిపి లు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.

# తెలంగాణకు మరో 4 కేంద్రీయ విద్యాలయాలు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్.. మరికొన్ని కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో తెలంగాణలో నాలుగు కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి.. అయితే.. తెలంగాణలో నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. మారుమూల ప్రాంతాలలో నాణ్యమైన ప్రాథమిక, మాధ్యమిక విద్యను అందించడంలో ఈ నాలుగు కేంద్రీయ విద్యాలయాలు కీలకంగా మారనున్నాయని తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బుధవారం ప్రకటన విడుదల చేశారు."11 ఏళ్లుగా తెలంగాణలో విద్యాభివృద్ధికి అన్నిరకాలుగా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా.. మరో 4 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించింది. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లోనూ నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయి. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ధన్యవాదములు".. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.ఇవి కాకుండా, గత రెండేళ్లలోనే.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు.. రూ.400 కోట్లతో 832 పీఎం-శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా పీఎంశ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషం. ఇది కాకుండా.. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో.. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం.. దాదాపు రూ.2వేల కోట్లను కేటాయించింది. దాదాపు వెయ్యికోట్లతో.. ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి పూర్తి మద్దతు అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.





# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి



మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 1 రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. కలెక్టర్ చాంబర్‌లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానా లకు రెండు విడతల్లో, 306 సర్పంచ్, 2,680 వార్డు సభ్యుల స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల నిర్వ హణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నోడల్, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసై డింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్ల స్వీకరణ, ఫిర్యాదు లు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరి స్తామని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ మొ దలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు పూర్త య్యేంత వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. సభలు, సమావేశాల కోసం తహసీల్దార్ నుంచి అనుమతి పొందాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటు లో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాల ని అధికారులను ఆదేశించారు. సమావేశా లు, రోడ్డు షోల్లో లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటలోపు మాత్రమే వినియోగించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్పీ సీఈవో గణపతి, డీపీ వోవెంకటేశ్వర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ప్రాంతం చర్చిలకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాలి- డాక్టర్ బిషప్ జయప్రకాష్

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. పల్నాడు జిల్లా సత్తెనపల్లి.మండలం. కమిటీ ద్వారా. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్.:బిషప్. జయ ప్రకాష్ గంజికుంట ఆధ్వర్యంలో సత్తెనపల్లి . మండలం తాసిల్దార్ గారి కార్యాలయము నందు. బిషప్ : జయప్రకాష్ మాట్లాడుతూ. పల్నాడు జిల్లాలో మరియు. సత్తెనపల్లి మండలం పరిసర ప్రాంతములలో చర్చిలకు. సేవ చేస్తున్నటువంటి దైవజనులకు.(యన్. ఓ. సి.) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని. తెలియజేస్తూ. క్రిస్టియన్ కు ప్రభుత్వ ద్వారా మందిర నిర్మాణాలు రిపేర్లు. ఫండ్స్.సంక్షేమ పథకాలు. మాకు రావలసి ఉంటుందని వివరిస్తూ.సేవకులకు ఇంకా కొన్ని అవసరతలు అక్కరతలు గురించి కొన్నికిల కమైన విషయాలు చర్చించి.ప్రభుత్వ అధికారులు(యమ్. ఆర్. ఓ.) గౌరవనీయులు. శ్రీ తాసిల్దారి కి వినతి పత్రం సత్తెనపల్లి మండల కమిటీతో కలిసి అందజేశారు. గౌరవనీయులు. సత్తెనపల్లి తాసిల్దారుగారు.వెంటనే సానుకూలంగా స్పందించి. మీరు కోరిన విధంగా సహకరిస్తానని వాగ్దానం చేయడం. జరిగింది. ఈ కార్యక్రమంలో. పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. రెవ :కె. మోజెస్. పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిఫ్ సత్తెనపల్లి నియోజకవర్గం ప్రెసిడెంట్.రెవ. కోలా నెహెమ్యా . ఆనర్బల్ ప్రెసిడెంట్. మోస్ట్ రెవరెండ్ : స్వరూప్ కుమార్. సత్తనపల్లి టౌన్ ప్రెసిడెంట్.రెవ.బిషప్: కంతేటి రమేష్. వైస్ ప్రెసిడెంట్. భాస్కర రావు. హానర్బల్ చీఫ్ అడ్వైజర్.రెవ.యన్.పౌలాస్. పాస్టర్.దేవ బిక్షం. దేవ సహాయం. టౌన్ జనరల్ సెక్రటరీ. వై. ప్రేమ సాగర్. జాయింట్ సెక్రెటరీ. యారోన్ పాల్. కోఆర్డినేటర్. పాస్టర్ సాల్మన్. సత్తనపల్లి .పి. డి. పి.ఫ్. కమిటి. లీడర్లు ఇంకా తదితరులు మండలంలో. పాస్టర్స్ పాల్గొన్నారు. పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ తరఫున జిల్లాలో అనేక ప్రాంతాల్లో సేవ చేస్తున్న దైవజనులకు పరిచర్యకు సంబంధించినటువంటి సదుపాయాలు. సంక్షేమ పథకాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి. అందరికి సహకారంగా పనిచేస్తామని.బిషప్ :డా!.జయప్రకాష్ తెలియజేస్తూ జిల్లాలోని సేవకులు అందరము ఐక్యతగా ఉంటూ ప్రభుత్వము గురించి అధికారుల గురించి పాలకుల గురించి నాయకుల గురించి.ప్రార్ధనలు చేస్తూ దేవుని సేవలో ముందుకు సాగిపోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# దసరా శుభాకాంక్షలు

## – మంచాల కీర్తి, వైష్ణవి, కెన్నీ.



**నమస్తే హైదరాబాద్ :** దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.లోకకంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి సాధించిన విజయానికి,దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని వివరించారు.చెడు ఎంత దుర్మార్గమైనదైనా,ఎంత శక్తివంతమైనదైనా. మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు.ఆ జగన్మాత ఆశీస్సులతో ఈ దసరా పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని,అన్ని పనులలో విజయాలు సాధించాలని,దుర్గాదేవి దీవెనలు,ఆశీస్సులు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచాల నరసింహ,, మంచాల సుధాకర్ మంచాల మనోహర్,, మంచాల విగ్నేష్,, మంచాల లక్ష్మమ్మ,, మంచాల ఝాన్సీ,, మంచాల సవిత,, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత! 4న అంత్యక్రియలు



మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి(73) బుధవారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. శనివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.దామోదర్‌రెడ్డి తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో ఐటీ శాఖ మంత్రిగా పనిచేశారు. దామోదర్ రెడ్డి అన్న రాంరెడ్డి వెంకటరెడ్డి కూడా మంత్రిగా పనిచేశారు. ఆయన 2016లో మరణించారు. రాంరెడ్డి బ్రదర్స్‌గా వీరికి కాంగ్రెస్‌లో మంచి పట్టు ఉండేది.

# పలుకూరు సచివాలయం లో పోషన్ మహా ప్రోగ్రాం-అంగన్వాడి సూపర్వైజర్ పద్మజారాణి





**నమస్తే హైదరాబాద్ :**పలుకూరు సచివాలయంలో పోషణ మహా ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది సూపర్వైజర్ పద్మజరాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భవతులు నిలకు అందించే పౌష్టికాహారం గురించి బాలమృతం గురించి ఉపయోగాలు తెలియపరిచారు బాలింతలు గర్భిణీలు ఆరోగ్యకరంగా ఉండాలని మంచి ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డకు ఆరోగ్య ఉంటుందని తగు జాగ్రత్తలు తెలియపరిచారు ఇందులో భాగంగా జీఎస్టీ గురించి అవగాహన గురించి మాట్లాడారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు డాక్టర్స్ ఏఎన్ఎంలు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు -ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** ఆలమట్టిపై కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శ.

ప్రాజెక్టు ఎత్తు పెంపును ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని స్పష్టీకరణ

న్యాయపోరాటం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి.

రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకునేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది. ఈ రెండు అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం చేకూరిందని ఆయన అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యపై చర్చించేందుకు తాను మంగళవారం ఉదయం ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, కేంద్రం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు మాత్రమే అనుమతి ఇచ్చిందని




ఆయన పేర్కొన్నారు. మిగిలిన 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కేంద్రమే కొనుగోలు చేయాలని కోరతామన్నారు.

ఈ విషయంపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాములు, రైస్ మిల్లులు ధాన్యంతో నిండిపోయాయని, నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు తక్షణమే 300 రైల్వే రేక్స్ (గూడ్స్ రైళ్లు) కేటాయించాలని కూడా కేంద్రాన్ని అభ్యర్థిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

# నమ్మించి ప్రజలను మోసం చేస్తున్నముఠా అరెస్టు...

## దేవరకొండ అదనపు ఎస్పీ. మౌనిక ఐపీఎస్....




**నమస్తే హైదరాబాద్ :** డిండి మండలంలో ఇటీవల జరిగిన సంఘటన విషయం పై డిండి పోలీస్ స్టేషన్ లో బుధవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పి మౌనిక ఐపీఎస్ .బ్యాంక్ లో ఉన్న బంగారం విడిపించి ఇస్తే ఆదిక శాతం కమిషన్ ఇస్తానని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్నముఠా అరెస్టు

డిండి పోలీస్ స్టేషన్ %-% నల్గొండ జిల్లా. క్రైమ్ నెంబర్ 154/2025 యు.సెక్షన్ 316.5. 318.4. ఆర్ డబ్ల్యు 3.5. బి ఎన్ ఎస్ .409, 420.ఆర్డబ్ల్యూ 34 ఐపిసిస్ క్రైమ్ నెంబర్ 160/20251 యు సెక్షన్ 316(5), 318 .4. ఆర్డబ్ల్యూ 3.5.బి ఎన్ ఎస్.409, 420 ఆర్డబ్ల్యూ 34 ఐపిసి

ఇందు మూలంగా తెలియ చేయడం ఏమనగా డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 02-09-2025 నాడు ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్ లో చోటు చేసుకున్న మోసపూరిత గోల్డ్ లోన్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపాడమైనది.

వివరాలు : ఫిర్యాదుదారుడు రమావత్ శ్రీరాములు ,వయసు 34 ఏళ్ళు, ఎస్టి లంబాడ, వృత్తి: వ్యాపారం, గొట్టిముక్కల గ్రామం, దేవరకొండ మండల%శీ%.నకు అంగోత్ వెంకటేష్ (26 ఏళ్ళు, ఎస్టి లంబాడ, డ్రైవర్/బిజినెస్, హజ్య తండా, డిండి మండలం, నల్గొండ జిల్లా) ,తనను తాను పరిచయం చేసుకుని తన యొక్క బంగారం ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్ లో తన యొక్క బంగారం వున్నదని ,నీవు అట్టి బంగారం ను డబ్బు కట్టి విడిపిస్తే,పతి లక్షారుపాయాలకు రోజుకు నీకు రూపాయల 3000/- రూపాయలు ఇస్తాను అని మరియు నాదగ్గర డబ్బులు వున్నపుడు నా బంగారం ను ,ని దగ్గర నుండి విడిపించుకుంటానని నమ్మించి ,డబ్బు చెల్లించిన తరువాత డబ్బులు ఇవ్వకుండా ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్ మేనేజర్ తో కలిసి మోసం చేస్తున్న దానిని ఛేదించి పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు.నిందితుల వివరాలు : ఎ-1 వెంకటేష్ (26 ఏళ్ళు, ఎస్టి లంబాడ, డ్రైవర్/బిజినెస్, హజ్య తండా, డిండి మండలం, నల్గొండ జిల్లా)". ఎ-2 శ్రీకాంత్ గౌడ్ ,ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్.విచారణలో బయటపడ్డ వివరాల ప్రకారం, ఈ నిందితులు డిండిపరిదిలో ఇలాంటి పద్ధతిలో ప్రజలను మోసం చేసి, మొత్తం రెండు కేసులలో రూ.6,67,350/- దుర్వినియోగం చేశారు.పోలీసు వారు స్వాదినం చేసుకున్నా వివరాలు : నిందితుల వద్ద నుండి ?4,52,000/- నగదు, నకిలీ రసీదులు, రెండు స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేయబడ్డాయి.

నిందితులపై సెక్షన్ 316(5), 318(4) ఆర్డబ్ల్ 3(5) బి ఎన్ ఎస్ (409, 420 ఆర్డబ్ల్యూ 34 ఐపిసి కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తాము .నిందితుడు ఎ-1 అంగోత్ వెంకటేష్ (26 ఏళ్ళు, ఎస్టి లంబాడ, డ్రైవర్/బిజినెస్, హజ్య తండా, డిండి మండలం, నల్గొండ జిల్లా ఇదే నెలలోనే హైదరబాద్ లో ఇలాంటి నేరాలు చేసినరాని వెలుగులోకి వచ్చినది .

?ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక :కావున ప్రజలకు విజ్ఞప్తి ఏమంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చితన యొక్క బంగారము డబ్బు కట్టి విడిపించి ఇస్తే మీకు ఆదిక శాతం కమిషన్ ఇస్తామని చెప్పి ప్రలోబాలకు గురిచేస్తారు మరియు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తాము అని మోసం చేస్తారు .కావున అట్టి మోసలను ప్రజలు గ్రహించి మోసపోవద్దని పోలీసు వారు తెలియ చేయనైనదీ. ఈ తరహా ఆకర్షణీయమైన గోల్డ్ లోన్ రీ-ప్లెడ్జ్ / ఫైనాన్స్ ఆఫర్లపై నమ్మకం ఉంచవద్దు. ఎవరైనా అనుమానాస్పదంగా డబ్బులు అడిగితే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరు. దేవరకొండ అదనపు ఎస్పి. మౌనిక ఐపీఎస్ మీడియా సమావేశంలో తెలిపారు. దేవరకొండ సీఐలు డిండి ఎస్సై పాల్గొన్నారు.

# నత్తనడకన రివైజ్డ్ పీపీవో ఆర్డర్ల పంపిణీ

శ్రీరాంపూర్, అక్టోబరు 1 : రివైజ్డ్ పీపీవో(పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పంపిణీ నత్తనడకన సాగుతుండడంతో రివైజ్డ్ పెన్షన్లు అందుకునేందుకు ఎదురుచూస్తున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల జీవితభాగస్వాములకు నిరాశ ఎదురవుతోంది. ఆర్డర్ల పంపిణీ నత్తనడకన సాగడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతో మంది కార్మికులు తమ కండలు కరిగించి సింగరేణి అభివృద్ధికి పాటుపడుతున్నారు. రిటైర్ అయిన తరువాత పింఛన్ స్వీకరిస్తున్నారు. ఒకవేళ వారు చనిపోతే వారి జీవిత భాగస్వాములకు 60 శాతం పింఛన్ వస్తుంది. అయితే వీటిని పొందేందుకు బాధితులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.

– ఆర్డర్ ఓకే... అమలే అయోమయం

ఈ తరుణంలో త్వరగా పెన్షన్ తీసుకునేందుకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు 27 జూలై 2023న ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం త్వరగా రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ పొందేందుకు విశ్రాంత ఉద్యోగుల ఆధార్ కార్డు, జీవితభాగస్వామి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్(ఫార్మర్/సర్వైవర్ మోడ్ ఖాతా), పెన్షన్ పేమెంట్ ఆర్డర్, జంటగా దిగిన భార్యాభర్తల ఫొటోలను తాము పనిచేసిన గని/విభాగం సంక్షేమాధికారులకు అందించాలని సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. దీంతో సుదూర ప్రాంతాల్లో ఉన్న విశ్రాంత ఉద్యోగులు దరఖాస్తులు సమర్పించారు. కానీ ఇంతవరకు ఆర్డర్లు అందలేదు. సింగరేణివ్యాప్తంగా 40,000 మంది విశ్రాంత ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు పంపిణీ కాలేదు.

మాకు రాలేదంటే... మాకు రాలేదని...ఇలా అందనివారు సీఎంపీఎఫ్ కార్యాలయంలో సంప్రదిస్తే తమకు డేటా రాలేదని, జీఎం కార్యాలయంలో కలిస్తే గనుల నుంచి మాకు రాలేదని, గని సంక్షేమాధికారులను అడిగితే మేము పంపామని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. అంతేకాకుండా ఇచ్చిన దరఖాస్తులను సైతం పోగొడుతున్నారని విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణలు అనేకం ఉన్నాయి.

డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించాలి

ఈనాటి కాలంలో వెబ్‌సైట్ నుంచి ఆధార్, పాన్, లైఫ్ సర్టిఫికెట్, అనేక రకాల సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని వినియోగిస్తున్నాం. కానీ పెన్షన్ ఆర్డర్లు మాత్రం మ్యాన్‌వల్‌గా పొందాల్సి వస్తోంది. డౌన్‌లోడ్ సౌకర్యం కల్పించినట్లయితే అనేక రకాలుగా ఉపయోగకరంగా ఉంటుంది.

ఆర్డర్లు పొందితే....ఒకవేళ పెన్షనర్ మరణిస్తే రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ ప్రకారం వారి జీవితభాగస్వామికి 60 శాతం పెన్షన్ అందే అవకాశం ఉంటుంది. దీనికి కేవలం 20 రోజుల సమయం సరిపోతుంది. సమీప ఎస్‌బీఐ బ్యాంకు వారిని సంప్రదించి పెన్షనర్ డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, పాస్‌పుస్తకం అందిస్తే చాలు. కానీ భర్తలు చనిపోయిన వారికి రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు లేకపోవడంతో భార్యలకు పెన్షన్ రావడం లేదు. అధికారులు స్పందించి వెంటనే తమ దరఖాస్తులను సీఎంపీఎఫ్




కార్యాలయానికి పంపాలని కోరుతున్నారు.దరఖాస్తు పోగొట్టారు..– వి. లక్ష్మణాచారి, రిటైర్డ్ క్లర్క్‌శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం 1ఏ గనిలో క్లర్క్‌గా చేసి రిటైర్ అయ్యాను. 2023 ఆగస్టులో రివైజ్డ్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ఆర్డర్ రావడం లేదని కార్యాలయంలో కలిస్తే దరఖాస్తు ఎక్కడో పోయిందన్నారు. మళ్లీ ఇవ్వాల్సి వచ్చింది. దరఖాస్తు కనిపించడం లేదట..

– పి. సంపత్ కుమారచారి, రిటైర్డ్ క్లర్క్‌శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో క్లర్క్‌గా పనిచేసి రిటైర్ అయ్యాను. 2023 ఆగస్టులో రివైజ్డ్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. జీఎం కార్యాలయంలో అడిగితే నా దరఖాస్తు పంపామన్నారు. సీఎంపీఎఫ్ ఆఫీసులో వాకబు చేస్తే నా దరఖాస్తు కనిపించడం లేదని చెప్తున్నారు.రెండోసారి ఇచ్చాను– గడ్డం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ మైనింగ్ సర్దార్ భూపాలపల్లి ఏరియాలోని కేకే-5 గనిలో పనిచేసి రిటైర్ అయ్యాను. 2023 ఆగస్టులో రివైజ్డ్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ఎంతకూ రాకపోవడంతో ఈ నెల 17వ తేదీన కేకే-5 గని సంక్షేమాధికారి కార్యాలయానికి వెళ్లి కలిశాను. రెండేళ్ల క్రితం చేసుకున్న దరఖాస్తు లభించడం లేదని, మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని చెప్పారు. మళ్లీ ఇచ్చి వచ్చాను.ఇబ్బందులకు గురవుతున్నారు

– అళవందార్ వేణుమాధవ్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి రివైజ్డ్ పెన్షన్ కోసం 2023లో ఆర్డర్స్ వచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు కొన్ని వేలమంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇందులో 60 శాతానికి పైగా దరఖాస్తులు సీఎంపీఎఫ్ కార్యాలయానికి చేరడం లేదు. దీనివల్ల పెన్షనర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. సింగరేణి అధికారులకు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే సీఎంపీఎఫ్ కార్యాలయానికి పంపించాలి. అక్కడ పని పూర్తయితే పెన్షనర్లకు సులభంగా పెన్షన్ లభిస్తుంది.

# సినిమా




## ఇడ్లీ కొట్టు మూవీ రివ్యూ..
## ధనుష్ సినిమా ఎలా ఉందంటే..

మురళి (ధనుష్) ఓ చిన్న ఊరు నుంచి మొదలై బ్యాంకాక్‌లో ఓ పెద్ద కంపెనీలో పని చేస్తుంటాడు. అతడి పని తీరు నచ్చి ఆ కంపెనీ ఓనర్ విష్ణు వర్ధన్ (సత్యరాజ్) ఏకంగా తన కూతురు మీరా (షాలినా పాండే)ను ఇచ్చి పెళ్లి చేద్దామని అనుకుంటాడు. మురళి కూడా ఒప్పుకుంటాడు. కానీ ముందు నుంచి మురళి అంటే విష్ణు వర్ధన్ కొడుకు అశ్విన్ (అరుణ్ విజయ్)కు అస్సలు నచ్చదు. పెళ్లి దగ్గర పడుతున్న సమయంలో నాన్న చనిపోవడంతో ఊరుకు వెళ్తాడు మురళి. అక్కడ తన తండ్రి శివ (రాజ్ కిరణ్) ప్రాణంగా చూసుకునే ఇడ్లీ కొట్టుతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతుంది. అదే సమయంలో నాన్న చెప్పిన మాటలు గుర్తుకొస్తాయి. తాను చనిపోయిన తర్వాత కూడా తన ఆత్మ ఇదే కొట్టులో ఉంటుందని చెప్తుంటాడు శివ. అదే ఊళ్లో ఉండే కళ్యాణి (నిత్యా మీనన్) మురళి తల్లి దండ్రులను సొంత వాళ్ల కంటే ఎక్కువగా చూసుకుంటుంది. తండ్రి మరణంతో ఊరికి వచ్చిన మురళి.. మళ్లీ బ్యాంకాక్ వెళ్లాడా లేదా.. పెళ్లి చేసుకున్నాడా..? అసలు ఇడ్లీ కొట్టును ఏం చేసాడు అనేది మిగిలిన కథ..

కథనం:అన్నిసార్లు చెప్పడానికి కొత్త కథలేమీ ఉండవు.. ఉన్న కథలను కొత్తగా చెప్పుకుంటూ వెళ్లాలి అంతే. తన దర్శకత్వంలో వచ్చే ప్రతి సినిమాలో ధనుష్ కూడా అదే చేస్తున్నాడు. చాలా సింపుల్ కథలను తీసుకొని ఎమోషనల్‌గా చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. తొలి సినిమా పవర్ పాండి నుంచి రాయన్, జాబిలమ్మ నీకు అంత కోపమా.. ఇప్పుడు ఇడ్లీ కొట్టు ప్రతీ సినిమాలోనూ ధనుష్ బాగా ఫోకస్ చేసేది ఎమోషన్‌పైనే. ఇడ్లీ కొట్టు సినిమా కూడా అలాంటి ఒక సింపుల్ స్టోరీనే. తల్లిదండ్రుల ఆశయం కోసం.. వాళ్లు పోయిన తర్వాత కూడా కష్టపడే ఒక కొడుకు కథ ఇది. వినడానికి చాలా సింపుల్ లైన్. కానీ దాన్ని వీలైనంతవరకు ఎమోషనల్ గానే చెప్పడానికి ప్రయత్నించాడు ధనుష్. ఫస్టాఫ్ వరకు ఎలాంటి కంప్లైంట్స్ లేవు. చాలా అంటే చాలా ఎమోషనల్‌గా కథ ముందుకు వెళ్ళింది. కొన్ని సీన్స్ ఏడిపించేసాడు కూడా. కీలకమైన సెకండాఫ్ మాత్రం ట్రాక్ తప్పినట్టు అనిపించింది. అక్కడి నుంచి కథ ఎమోషనల్ కాకుండా ఇగో సాటిస్ఫైడ్ డ్రామాలా మారిపోయింది. అరుణ్ విజయ్ చేసే పనులు, దానికి సత్యరాజ్ సపోర్ట్ అవన్నీ కాస్త స్లోగా అనిపిస్తాయి. కొన్ని సీన్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ లో తీశాడు ధనుష్. ఆయనలో ఇంత గొప్ప దర్శకుడు ఉన్నాడా అనిపిస్తుంది అవి చూస్తుంటే..! ఇందులో కథ కంటే ఎక్కువగా మూమెంట్స్ కనిపిస్తాయి. బిజీ లైఫ్‌లో పడి అమ్మానాన్నలకు దూరంగా ఉన్న వాళ్లకు ఈ కథ ఎమోషనల్ గా బాగానే డిస్టర్బ్ చేస్తుంది. సెకండాఫ్ చాలా వరకు నెమ్మదిగానే సాగినా.. క్లైమాక్స్ పర్లేదు అనిపిస్తుంది.

నటీనటులు:ధనుష్‌కు నటుడిగా తిరుగులేదు. ఎలాంటి పాత్రలో అయినా ఇట్టే ఒదిగిపోతాడు. ఇప్పుడు ఇడ్లీ కొట్టులోనూ ఇదే చేసాడు. తండ్రి ఆశయం కోసం పాటు పడే కొడుకుగా బాగా నటించాడు. నిత్యా మీనన్ మరోసారి మాయ చేసింది. సత్యరాజ్, శాలిని పాండే, అరుణ్ విజయ్ పాత్రలు కీలకం. పార్తిబన్ కూడా చిన్న పాత్ర అయినా బాగా నటించాడు. సముద్రఖని పాత్ర ఓకే. మరో కీలకమైన పాత్రలో రాజ్ కిరణ్ అద్భుతంగా నటించాడు. మిగిలిన వాళ్లు ఓకే..





## ఈ పువ్వులో ఉన్న రహస్యం తెలిస్తే అస్సలు వదలరు..! ఇది నిజం

ఈ భారతీయ మసాలా దినుసు ఆరోగ్య ప్రయోజనాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అపానవాయువు, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం..

స్టార్ సోంపులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఈ మసాలా బాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్‌లను తొలగించడంలో సహాయపడతాయి. ఇందులో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అంటే ఇది ముఖ్యంగా జలుబు, రొంప సమస్యలకు మంచి ఔషధం అని చెప్పాలి. దీంతో సహజసిద్ధంగా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది.

ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ మసాలా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది.



## నెల రోజుల పాటు ఖాళీ కడుపుతో ఆపిల్ తింటే ఏమవుతుందో తెలుసా..?

మనలో చాలా మంది టీ, కాఫీ లేదా గ్రీన్ టీతో తమ రోజును ప్రారంభిస్తారు. కానీ, ఈ అలవాట్లను పక్కనపెట్టి ఖాళీ కడుపుతో ఒక ఆపిల్ తినడం వల్ల మీ మొత్తం జీవనశైలిలో చాలా సానుకూల మార్పులు వస్తాయని మీకు తెలుసా..? రోజుకు ఒక ఆపిల్ తినండి.. డాక్టర్ దూరంగా ఉండండి అనే మాట మనకు తెలిసిందే. ఆపిల్స్‌లో ఫైబర్, విటమిన్ సి, పొటాషియం, కాల్షియం వంటి ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అందుకే చాలా మంది వైద్యులు ఉదయం పూట ఆపిల్ తినమని సలహా ఇస్తారు.30 రోజుల్లో ఆపిల్ మ్యాజిక్

ఉదయం ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం వల్ల మీ శరీరంపై, మనస్సుపై ఎలాంటి అద్భుతమైన మార్పులు వస్తాయో చూద్దాం:

మెరుగైన జీర్ణక్రియ %–% శక్తిఆపిల్స్‌లో ఉండే ఫైబర్ ఉదయం మీ జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఇది కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఆపిల్‌లోని సహజ చక్కెర, ఫైబర్, తక్షణ శక్తిని అందిస్తాయి. చాలా మంది ఒక నెల పాటు రోజూ ఉదయం ఆపిల్ తిన్న తర్వాత తేలికగా, శక్తివంతంగా ఉన్నామని చెబుతున్నారు. అంతేకాకుండా మీరు వ్యాయామం చేస్తుంటే లేదా బరువు తగ్గాలనుకుంటే, ఆపిల్ మంచి ఎంపిక. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా భోజనంలో మీరు సమతుల్యతను పాటించగలుగుతారు.మెరుగైన మానసిక స్థితిఆపిల్స్ రుచి చాలా బాగుంటుంది. వాటిని తిన్న తర్వాత మీ మానసిక స్థితి ఫ్రెష్‌గా మారుతుంది. ఆరోగ్యకరమైన అల్పాహారంతో రోజును ప్రారంభించడం వల్ల రోజంతా మీరు ఉత్సాహంగా, సంతోషంగా ఉంటారు. అందం, ఆరోగ్యం మీ సొంతంప్రతిరోజూ ఉదయం ఆపిల్ తినడం వల్ల మీ కడుపు, శక్తి స్థాయిలకు మాత్రమే కాదు.. మీ అందానికి కూడా మేలు జరుగుతుంది. దీనిలోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మీ చర్మానికి సహజమైన మెరుపును ఇస్తాయి.ఒక నెల పాటు ఆపిల్స్ తిన్నవారు వారి చర్మం మరింత తాజాగా, ప్రకాశవంతంగా మారిందని, వారి జుట్టు కూడా బలంగా, మెరిసేలా మారిందని చెబుతారు. ఆపిల్స్ మీ రోజువారీ దినచర్యకు ఒక సూపర్ హెల్తీ ఎంపిక. కాబట్టి నేటి నుంచే ఉదయం ఒక ఆపిల్‌ను మీ అల్పాహారంలో భాగం చేసుకోండి.

## 6 ఫోర్లు, 5 సిక్సర్లతో ఊహకందని ఊచకోత.

న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లో, న్యూజిలాండ్‌కు చెందిన యువ బ్యాట్స్‌మెన్ టిమ్ రాబిన్సన్ తన అద్భుతమైన సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. కేవలం 23 ఏళ్ల వయసులోనే, అతను తన కెరీర్‌లోని తొలి %ు20×% శతకాన్ని సాధించి, ఎన్నో కీలక రికార్డులను అధిగమించి, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడు.

రాబిన్సన్ రికార్డుల సునామీ..

మౌంట్ మాంగనుయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా టాస్ గెలిచి న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే, న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడింది. కేవలం 6 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో, మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన టిమ్ రాబిన్సన్ అద్భుతంగా రాణించాడు.రాబిన్సన్ 66 బంతుల్లో 106 పరుగులు (నాటౌట్) చేసి, 6 ఫోర్లు, 5 సిక్సర్లతో చెలరేగి, న్యూజిలాండ్‌ను గౌరవప్రదమైన 181/6 స్కోరుకు చేర్చాడు. ఈ సెంచరీతో అతను కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పాడు.

బాబర్ ఆజమ్ రికార్డు బ్రేక్: టిమ్ రాబిన్సన్ తన సెంచరీలో బౌండరీల (ఫోర్లు, సిక్సులు) ద్వారా 66 పరుగులు సాధించాడు. దీని ద్వారా, అతను అంతకుముందు బాబర్ ఆజమ్ (2023లో న్యూజిలాండ్‌పై 62 బౌండరీ పరుగులతో సెంచరీ) పేరిట ఉన్న ఒక %ు20×% సెంచరీలో బౌండరీల ద్వారా ఎక్కువ పరుగులు చేసిన రికార్డును బద్దలు కొట్టాడు.

రోహిత్ శర్మ రికార్డుపై ప్రభావం: బౌండరీ పరుగుల రికార్డులో రోహిత్ శర్మ కూడా రాబిన్సన్ కంటే వెనుకబడ్డాడు.



బాబర్, రోహిత్ రికార్డులు బ్రేక్ చేసిన 23 ఏళ్ల సంచలనం

రాబిన్సన్ న్యూజిలాండ్ తరఫున %ు20×% సెంచరీ సాధించిన వారిలో రెండవ అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో ఎదురైన ఒత్తిడిని తట్టుకుని, డారిల్ మిచెల్ (34)తో కలిసి కీలకమైన 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, జట్టును పతనంలో నుంచి బయటపడేశాడు.

అయితే, టిమ్ రాబిన్సన్ అద్భుత సెంచరీ న్యూజిలాండ్‌కు విజయాన్ని అందించలేకపోయింది. 182 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ (43 బంతుల్లో 85 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో సునాయాసంగా ఛేదించింది. ఆస్ట్రేలియా కేవలం 16.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసి, 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల %ు20×% సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

మొదటి %ు20×% మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓడిపోయినప్పటికీ, యువ సంచలనం టిమ్ రాబిన్సన్ తన అరంగేట్రం శతకంతో క్రికెట్ ప్రపంచానికి తన గురించి తెలియజేశాడు. అతని ఇన్నింగ్స్ బాబర్ ఆజమ్, రోహిత్ శర్మ వంటి దిగ్గజాల రికార్డులపై చర్చకు తెరలేపింది. భవిష్యత్తులో రాబిన్సన్ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి.

## ఆసియాకప్‌లో తుఫాన్ ఇన్నింగ్స్.

అభిషేక్ శర్మ ఇప్పటికే ఐసీసీ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ఈసారి, మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా చేరుకోని రేటింగ్ పాయింట్‌కు చేరుకున్నాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ రికార్డు సృష్టించడం ద్వారా అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రేటింగ్ పాయింట్లలో అతను ఈ ప్రపంచ రికార్డును సాధించాడు. బ్యాట్స్‌మెన్ కోసం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ఈసారి, మరే ఇతర బ్యాట్స్‌మన్ చేరుకోని రేటింగ్ పాయింట్‌ను అతను సాధించాడు. అంటే, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ సాధించలేని దాన్ని సాధించడం ద్వారా అభిషేక్ శర్మ ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు.931 రేటింగ్ పాయింట్లతో ప్రపంచ రికార్డు..

గతంలో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లతో డేవిడ్ మలన్ ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ 919 రేటింగ్ పాయింట్లను సాధించాడు. అయితే, అభిషేక్ శర్మ ఇప్పుడు 931 రేటింగ్ పాయింట్లతో మలన్ రికార్డును విస్తృత తేడాతో అధిగమించాడు. %×జజ% ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లను చేరుకున్న లేదా అధిగమించిన ప్రపంచంలో ఆరవ బ్యాట్స్‌మన్ అతను, కానీ 931కి చేరుకున్న మొదటి వ్యక్తి.

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 912 రేటింగ్ పాయింట్లకు చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ 909 రేటింగ్ పాయింట్లకు చేరుకున్నాడు. అయితే, ఈ విషయంలో అభిషేక్ శర్మ వారిద్దరినీ అధిగమించాడు.అభిషేక్ ప్రపంచ నంబర్ 1, తిలక్ వర్మ నంబర్ 3..

అభిషేక్ శర్మ ప్రస్తుతం %×జజ ు%20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ రికార్డు రేటింగ్ పాయింట్లతో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. తిలక్ వర్మ కూడా 819 రేటింగ్ పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. 844 రేటింగ్ పాయింట్లతో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ ఫిల్ సాల్ట్ అతనికి, తిలక్‌కి మధ్య రెండవ స్థానంలో ఉన్నాడు.

సూర్యకుమార్ యాదవ్‌కు నష్టం..

భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ టీ20ఐ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో పడిపోయాడు. కొత్త ర్యాంకింగ్స్‌లో అతను ఆరవ స్థానం నుంచి ఎనిమిదవ స్థానానికి పడిపోయాడు. 2025 ఆసియా కప్‌లో తన పేలవమైన ప్రదర్శన పరిణామాలను యాదవ్ అనుభవించాడు. ఇప్పుడు అతని వద్ద 698 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..